ChimataMusic.com
Patha Patala Parnasala

# ముందరున్న చిన్నదాని అందమేమో

చిత్రం: కాలం మారింది (1972)

పాడినవారు: ఘంటసాల, సుశీల

సంగీతం: ఎస్. రాజేశ్వర రావు

గీత రచయిత:

---

పల్లవి:

ముందరున్న చిన్నదాని అందమేమో

చందమామ సిగ్గు చెంది సాగిపోయే.. దాగిపోయే

ముందరున్న చిన్నదాని అందమేమో

చందమామ సిగ్గు చెంది సాగిపోయే.. దాగిపోయే

ChimataMusic.com
Patha Patala Parnasala

పొందు కోరు చిన్నవాని తొందరేమో

మూడుముళ్ళ మాట కూడా మరచిపోయే.. తోచదాయే

చరణం 1:

పాలబుగ్గ పిలిచింది ఎందుకోసమో

ఎందుకోసమో!?

పైటకొంగు కులికింది ఎవరికోసమో

ఎవరికోసమో!?

నీలోని పొంగులు నావేననీ

నీలోని పొంగులు నావేననీ

చమరించు నీ మేను తెలిపెలే

ఆ ఆ ఆ..

ఓ ఓ ఓ

పొందు కోరు చిన్నవాని తొందరేమో
మూడుముళ్ళ మాట కూడా మరచిపోయే.. తోచదాయే

<u>చరణం 2:</u>

కొంటెచూపు రమ్మంది ఎందుకోసమో
ఎందుకోసమో!?
కన్నెమనసు కాదంది ఎందుకోసమో
ఎందుకోసమో!?
సరియైన సమయం రాలేదులే
సరియైన సమయం రాలేదులే
మనువైన తొలిరేయి మనదిలే

ఓ ఓ ఓ..
ఆ ఆ ఆ
ముందరున్న చిన్నదాని అందమేమో
చందమామ సిగ్గు చెంది సాగిపోయే.. దాగిపోయే

ChimataMusic.com
Patha Patala Parnasala

<u>చరణం 3:</u>

ఎన్నాళ్ళు మనకీ దూరాలు.. ఏనాడు తీరునీ విరహాలు
ఎన్నాళ్ళు మనకీ దూరాలు.. ఏనాడు తీరునీ విరహాలు
కాదన్నవారు అవునన్ననాడు
కౌగిళ్ళ కరిగేది నిజములే

ముందరున్న చిన్నదాని అందమేమో
చందమామ సిగ్గు చెంది సాగిపోయే.. దాగిపోయే

పొందు కోరు చిన్నవాని తొందరేమో
మూడుముళ్ళ మాట కూడా మరచిపోయే.. తోచదాయే